గెలుపే లక్ష్యంగా..బీఆర్ఎస్ కృషి

'మన బస్తీ-మన నివేదిత' సాయన్న పేరుతో జనంలోకి

కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ వినూత్న రీతిలో జనం లోకి దూసుకెళ్తుంది. ఈ క్రమంలోనే భాగంగా బాపూజీనగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన బస్తీ-మన నివేదిత' సాయన్న కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా నివేదితదే గెలుపని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అన్ని బస్తీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. - కంటోన్మెంట్/ మారేడ్‌పల్లి



మారేడ్‌పల్లి: అంబేద్కర్‌నగర్ బస్తీలో దివంగత ఎమ్మెల్యే జి. సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జి. నివేదిత..బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి జి. నివేదితకు బొట్టు పెడుతున్న మహిళ

బాపూజీనగర్‌లో నిర్వహించిన మన బస్తీ-మన నివేదిత సాయన్న కార్యక్రమానికి హాజరైన కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి

ఎన్నికల ప్రచారంలో భాగంగా మోండా డివిజన్‌లో దోస వేస్తున్న అభ్యర్థి జి.నివేదిత

రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా.. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని బేగంపేట్ శ్యామ్‌లాల్ బిల్డింగ్స్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. - బేగంపేట్

కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు కరపత్రం అందజేస్తూ అభ్యర్థిస్తున్న అభ్యర్థి జి. నివేదిత

కార్మికులకు డిప్యూటీ మేయర్

మేడే శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 30: మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి మేడే శుభాకాంక్షలు తెలిపారు. తార్నాకలో ఆమె మంగళవారం మాట్లాడుతూ 134 ఏళ్ల క్రితం తమ పని గంటలను తగ్గించాలని పోరాటం చేసి, విజయం సాధించిన అమరవీరులను గుర్తు చేసుకునే రోజే మేడే అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మిక, కర్షక సోదరులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ

ఉస్మానియా యూనివర్సిటీ:రోడ్డుపై నడుస్తున్న మహిళపై దాడికి దిగి, దోపిడీకి పాల్పడిన నిందితుడిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. ఓయూ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జగన్ కేసు వివరాలను వెల్లడించారు. నార్త్ లాలాగూడ ఇందిరానగర్‌కు చెందిన శాంతమ్మ (65) ఈ నెల 27న ఉదయం లాలాపేట సమీపంలో కల్లు తాగి తార్నాక మీదుగా అడిక్‌మెట్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా సాయంత్రం హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే మాణికేశ్వరీనగర్‌కు చెందిన ఓర్సు గిరి (38) ఆమెను అటకాయించి, చెవి కమ్మలు, మాటీ లు లాక్కొని పారిపోయాడు. ఆమె చెవులకు గాయాలై పెట్రోల్ బంక్ వద్ద స్పృహ కోల్పోయి పడిపోయిం ది. చుట్టుపక్కల వారు గమనించి, 108 కు సమాచారం అందించగా, అంబులెన్స్ సిబ్బంది ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తుండగా, మంగళవారం మధ్యాహ్నం నిందితుడిని అతడి ఇంటి వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నేరం ఒప్పుకున్నారు. అతడి నుంచి రూ.20 వేల విలువచేసే చెవి కమ్మలు, మాటీలు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజల నాయకుడు పజ్జన్న

సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను మెజార్టీతో గెలిపించాలి

కార్పొరేటర్లు లింగాని ప్రసన్నలక్ష్మి, రాసూరి సునీత

కేశవనగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత

లాలాగూడలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ పార్టీశ్రేణులతో కలిసి మంగళవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని కట్టెల మండి, నార్త్ లాలాగూడ, ఇందిరానగర్ సీ, డీ కాలనీ, శేషాపహాడ్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను అందజేసి బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, మనోహర్, నర్సింగ్, అయోధ్య, హశం, హజీమ్, సలీం, విమల, సుజాత, రజినితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కేశవనగర్‌లో..

బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత మంగళవారం పార్టీశ్రేణులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... సికింద్రాబాద్‌లో పజ్జన్న గెలుపు దాదాపుగా ఖరారైందని, ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందనే దీనికి కారణమని ఆమె తెలిపారు.

ఘనంగా బాప్టిస్ట్ చర్చి గోల్డెన్ జూబ్లీ వేడుకలు

గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న పాస్టర్లు

అడ్డగుట్ట, ఏప్రిల్ 30 : శాంతినగర్ నార్త్ లాలాగూడలోని బాప్టిస్ట్ చర్చి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు ఘనంగా గోల్డెన్ జూబ్లి వేడుకలను నిర్వహించారు. 1974 ఏప్రిల్ నెలలో ప్రారంభమైన బాప్టిస్ట్ చర్చి 2024 ఏప్రిల్ నెల నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం, క్రికెట్ టోర్నమెంట్, సండే స్కూల్, రీ ట్రీట్, యూత్ రీ ట్రీట్ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. వేడుకల్లో భాగంగా ఏప్రిల్ నెల చివరి మూడు రోజులు కూడికలు(ప్రార్థనలు) నిర్వహించడం జరిగింది. పాస్టర్లు జి.ప్రసాద్, జర్మయ్య, రేవ పాస్టర్ సుమంత్‌కుమార్‌లు ఏసుక్రీస్తు సువార్తలను ప్రసంగిండం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సంఘం ఆఫీస్ బేరర్స్, సావనేర్ కమిటీ, గాస్పాల్ టీం, డీకన్ టీం సభ్యులు జే.దేవదాసు, సత్యనందం, ఏం.దేవదాసు, నరసింహ, ఆనంద్, బి. పరంజ్యోతి, జి.అబ్రహం, మోసెస్, శ్యామ్‌సన్, డేవిడ్, లూథర్, సునీల్, ప్రేమ్‌కుమర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్‌కు

వికాస్ మంచ్ మద్దతు

వికాస్ మంజ్ ప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎన్నికల ఇన్‌చార్జి రఘునాథ్ యాదవ్

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 30: కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కంటోన్మెంట్ వికాస్ మంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వికాస్ మంచ్ అధ్యక్షుడు గడ్డం ఎబెల్, జనరల్ సెక్రటరీ సంకి రవీందర్‌లు తెలిపారు. మంగళవారం ఐదవ వార్డు సెకండ్ లక్ష్మీనగర్ బస్తీలో వికాస్ మంచ్ కార్యాలయంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి రఘునాథ్ యాదవ్, అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో వికాస్ మంచ్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా వికాజ్ మంచ్ అధ్యక్షుడు గడ్డం ఎబెల్, సంకి రవీందర్‌లు మాట్లాడుతూ...కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని పోరాడుతున్న వికాస్ మంచ్ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపడం శుభపరిణామన్నారు.

మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఓం నమ:శివాయ గ్రూఫ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ పాలక మండలి సభ్యుడు చొల్లేటి రమేష్, నాగేందర్ యాదవ్‌లు ప్రారంభించారు. ప్రతి మంగళవారం ఓం నమ:శివాయ గ్రూఫ్ ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్నదాన దాతలు శ్రీకాంత్, కోడారపు కృష్ణలను పాలక మండలి సభ్యులు సన్మానించారు. - మారేడ్‌పల్లి, ఏప్రిల్ 30:

ఇందిరానగర్ కాలనీ రోడ్డు నంబర్ 1లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ హేమ

పద్మారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆరు గ్యారెంటీలతో..

కాంగ్రెస్ మోసం

ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం

ఉస్మానియా యూనివర్సిటీ/సికింద్రాబాద్, ఏప్రిల్ 30: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బౌద్ధనగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంగాపురం ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో డివిజన్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ.. పద్మారావును ఆయన సొంత నియోజకవర్గమైన సికింద్రాబాద్ నియోజకవర్గంలో మెజార్టీ కట్టబెట్టాలని పిలుపునిచ్చారు.

ఇంటింటా సామల హేమ ప్రచారం

సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కి మద్దతుగా కార్పొరేటర్ హేమ ఇంటింటా ప్రచారం చేపట్టారు. దానిలో భాగంగా మంగళవారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ రోడ్డు నంబర్ 1,2,3,లతో పాటు సీతారాం నగర్,శివాజీ విగ్రహం వరకు నాయకులు,కార్యకర్తలతో పాదయాత్రగా ఇంటింటికీ వెళ్తూ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్క ఓటరును కలుస్తూ పద్మారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నట్లు వివరించారు. కాంగ్రెస్ వారెంటి లేని 6 గ్యారెంటీల పేరుతో మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో సర్కార్ విద్యార్థుల హవా

తేజ్‌దీప్ చారి
జీపీఏ (9.8)

అఖిల
జీపీఏ (9)

అడ్డగుట్ట, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం పదో తరగతి విద్యార్థుల్లో 80 మంది పరీక్ష రాయగా...అందులో 55 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఇంగ్లిషు మీడియంలో 70 మంది విద్యార్థుల్లో 50 మంది, తెలుగు మీడియంలో 10 మంది విద్యార్థుల్లో ఐదుగురు విద్యార్థులు పాస్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధన్‌మోహన్ తెలిపారు. ఇందులో ముగ్గురు విద్యార్థులు తేజ్‌దీప్ చారి జీపీఏ 9.8, అఖిల జీపీఏ 9, రత్నశ్రీ జీపీఏ 9 సాధించినట్లు తెలిపారు.

సర్కారు బడుల్లో 80 శాతం పాస్

బన్సీలాల్‌పేట్ : మంగళవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో సికింద్రాబాద్ మండల పరిధిలోని 15 ప్రభుత్వ పాఠశాలల్లో 80 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 502 మంది పరీక్షలకు హాజరుకాగా, 400 మంది పాసయ్యారని అధికారులు తెలిపారు. అందులో బన్సీలాల్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కే.దుర్గా భవాని 9.2 జీపీఏ, కళాసిగూడ పాఠశాలకు చెందిన ఎస్.రామ్‌చరణ్ 9.0 జీపీఏ సాధించి మండలంలో టాపర్లుగా నిలిచారు. పాఠశాల వారీగా ఫలితాల శాతం వివరాలు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నల్లగుట్ట ఓల్డ్ 89 శాతం, హిల్‌స్ట్రీట్ 72 శాతం, కింగ్స్‌వే 89 శాతం, వైఎంసీఎ 81 శాతం, బండిమెట్ 85 శాతం, మార్కెట్ 55 శాతం, కళాసీగూడ 87 శాతం, రెజిమెంటల్‌బజార్ 88 శాతం, న్యూబోయిగూడ 87 శాతం, నల్లగుట్ట బాలంరాయి 67 శాతం, రసూల్‌పురా 81 శాతం, నల్లగుట్ట న్యూ 50 శాతం, ఆదయ్య మెమోరియల్ 77 శాతం, బన్సీలాల్‌పేట్ 82 శాతం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బేగంపేట్‌లో 77 శాతం మంది విద్యార్థులు పాస యయ్యారని అధికారులు తెలిపారు.

బొల్లారంలో..

శ్రీయుక్త
జీపీఏ (9.7)
రిసాల బజార్
ప్రభుత్వ పాఠశాల

బొల్లారం:పదో తరగతి విద్యార్థుల ఫలితాల్లో బొల్లారంకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బొల్లారం రిసాల బజార్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాయి రక్షిత,శ్రీయుక్త (9.7 జి.పి.ఏ) సాధించారు.

ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా..

రాజీవ్ రహదారిలో ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధుబాబు అన్నారు. మంగళవారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారి లోతుకుంట, భూదేవి నగర్ బ్రిడ్జి వద్ద ప్రమాదాలను నివారించేందుకు స్లయిడ్ బారికేడింగ్‌లు ఏర్పాటు చేసినట్లు సీఐ మధుబాబు తెలిపారు. -బొల్లారం

కంటోన్మెంట్ రెండో వార్డు పరిధిలోని సీబీఎన్ నగర్,కట్టమైసమ్మ, శివాలయం టెంపుల్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థిస్తున్నారు.- కంటోన్మెంట్

దాడిపై ఏబీవీపీ స్పందించాలి

తాళ్ళ అజయ్

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 30: కాకతీయ యూనివర్సిటీలో 'సమూహ' పేరుతో సమావేశమైన విద్యావంతులు, మేధావులపై ఏబీవీపీ నాయకులు దాడికి పాల్పడడాన్ని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ అజయ్ ఖండించారు. ఈ దాడిపై ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు భావ ప్రకటన, స్వేచ్ఛా హక్కు ద్వారా తమ భావాలను వెల్లడించుకునే అవకాశం కల్పించబడిందని చెప్పారు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రేరేపించే దేనినైనా ఎస్‌టీఎస్ఏ వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.